భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు పునరంకితం కావాలి

◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు : సర్దార్ భగత్ సింగ్ అందించిన స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్త పేటలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేసి తనువు చాలించిన భగత్ సింగ్ స్వాతంత్ర్య సంగ్రామంలో యువతకు స్ఫూర్తినిచ్చే విధంగా పోరాటాన్ని నిర్వహించారని గుర్తుచేశారు. అటువంటి మహనీయులను స్మరించుకుంటూ ఉద్యమాలు చేసేందుకు ముందుకు సాగాలని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్‌లకు తొత్తుగా వ్యవహరిస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ కేంద్రంగా రైతులు, కార్మికులు చేపట్టిన ఉద్యమం మరింత జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ కార్పొరేట్, మతోన్మాద శక్తులకు దాసోహమైన మోదీని గద్దెదించేందుకు భగత్ సింగ్ స్ఫూర్తిగా ఉద్యమాన్ని మరింత పదునుగా ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రతిజ్ఞ పూనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొల్లి రంగారెడ్డి, పచ్చల శివాజీ, రైతు సంఘం నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, ఏఐటీయూసీ నగర గౌరవ అధ్యక్షులు జి.సురేష్ బాబు, అధ్యక్షులు రావుల అంజిబాబు, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు బందెల రవికుమార్, కౌలు రైతు సంఘం నాయకులు కంజుల విఠల్ రెడ్డి, కార్మిక సంఘం నాయకులు దూపాటి రత్నం, పి.జగన్నాథం, నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్‌ల ఆధ్వర్యంలో గుంటూరు నగరం కొత్తపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు పరుచూరి కుమారి నంద, ఏఐవైఎఫ్ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి వలి, ఏఐఎస్ఎఫ్ గుంటూరు నగర కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాట యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌లను విద్యార్థులు, యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భగత్ సింగ్, రాజుగురు, సుఖదేవ్‌ల ఆశయాలకై పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గుంటూరు నగర కార్యదర్శి యశ్వంత్, పవన్, రాజ్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో: భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య అన్నారు. శనివారం తాడేపల్లి సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా సీపీఐ నాయకులు, యువకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, నాయకులు షేక్ కాశీం, యువకులు పాల్గొన్నారు.

పెదకాకానిలో: పెదకాకాని సీపీఐ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి శనివారం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఢిల్లీలో దేశవ్యాప్తంగా రైతులు కొనసాగిస్తున్న ధర్నాకు మద్దతుగా భగత్‌సింగ్ స్ఫూర్తితో రైతు ఉద్యమాన్ని కొనసాగించాలని సంయుక్త కిసాన్ మహాసభ దేశ వ్యాప్తంగా పిలుపు నివ్వడం జరిగిందన్నారు. పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ప్రసంగించారు. గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ సమైక్య కార్యదర్శి కె.అగస్టీన్, గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాస్ రావు, ఎ.కృష్ణ, సీహెచ్ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ)లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు పాలం నాసరయ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యానికి భగత్ సింగ్ చేసిన ప్రాణ త్యాగాన్ని విలువకట్టలేమని, ఎంత కాలం బ్రతుకమనది కాదు సమాజానికి ఏమి చేసామనేది యువత గుర్తుపెట్టుకోవాల్సిన విషమయని అన్నారు. ఇప్పటికైనా యువత చైతన్యం అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్, రాజు, వసంత్, నేహేమియ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

తెనాలి : ఏఐటీయూసీ, తెనాలి ఆధ్వర్యంలో గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో సర్దార్ భగత్‌సింగ్ రాజగురు, సుఖదేవ్‌ల వర్ధంతి సభ శనివారం జరిగింది. సభకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, స్టేట్ అడిషనల్ జనరల్ సెక్రటరీ (ఏపీ ఎలక్ట్రిసిటిస్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్) ఎస్. గురుబ్రహ్మం అధ్యక్షత వహించి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దౌర్జన్యాలకు దేశప్రజల మాన ప్రాణాలు కాపాడానికి, దేశంలో వున్న వనరులను కొల్లగొట్టటానికి వ్యతిరేకంగా పోరాడిన వీరులు, సర్దార్ భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవులు ప్రాణత్యాగం చేశారని వారిని స్మరించుకోవడం మన విధి అన్నారు. వారి జీవిత విశేషాలను తుంగా బాలస్వామి, టి.మనోజ్, రాజేష్, కె.శివరాం, కె.ప్రవీణ్, మహేష్, బొల్లిముంత కృష్ణలు ప్రసంగించారు. సభలో ఏఐటీయూసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు. తెనాలి, శివాజీచౌక్‌లో భగత్ సింగ్ 90వ వర్ధంతి కార్యక్రమం పట్టణ బీజేపీ ఆధ్వర్యం లో జరిగింది. యువత భగత్‌సింగ్ ఆలోచనతో దేశభక్తితో ముందుకు సాగాలని, అప్పుడు దేశము విశ్వ గురువు అవుతుందని పట్టణ అధ్యక్షులు అడపా సంపత్ రాయుడన్నారు. జిల్లా మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడు కుశలరాజ్ జైన్, రాదా సాయి గుప్త, పాల్గొన్నారు.

◆ ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్

తెనాలి శివాజి చౌక్ భగత్ సింగ్ విగ్రహం వద్ద శనివారం, ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో 93వ వర్ధంతి సందర్భంగా విద్యార్థులు, యువకులు, ప్రజలు స్మృత్యాంజలి ఘటించారు. విద్యార్థి, యువజన సమాఖ్య నాయకులు కార్యకర్తలు గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాలయం నుండి పెద్ద ప్రదర్శన నిర్వహించారు. భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లర్పించారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు. తెనాలి పట్టణ సీపీఐ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు మాట్లాడుతూ నేడు దేశంలో ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోదీ అనుసరిస్తున్నారని ఇది క్షమించరాని విషయమని చెప్పారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్య దర్శులు రవితేజ, రాజేష్, కోలా శేఖర్, శివ, సాయి, వివేక్, యశ్వంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

తెనాలి: నందులపేటలో సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. ఆ సభకు కామ్రేడ్ పోలేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లపై బ్రిటీష్ ప్రభుత్వం అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేసి వారి చంపేశారని ఇది సహించరాని విషయమని వారిని గురించి ఎంత చెప్పినా తక్కువేనని అన్నారు. భగత్‌సింగ్ చిత్రపటానికి డిఎల్ కాంతారావు, వాకా పేరిరెడ్డి, అక్బర్‌అలీ శ్రీనివాసరావు ప్రభృతులు పాల్గొన్నారు.

తెనాలి : స్వాతంత్రోద్యమ నిప్పు కణిక, స్ఫూర్తి కిరణం భగత్ సింగ్ అని ది కాకతీయ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ డి.ఎల్. కాంతారావు అన్నారు. స్థానిక గాంధీనగర్‌కు చెందిన ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పి. పోలేశ్వరరావు అధ్యక్షత వహించారు. కాంతారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ చిన్న వయస్సులోనే ఉరికొయ్యల ఉయ్యాలలూగి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమర వీరుడు సర్దార్ భగత్‌సింగ్ నేటి తరం యువతకు ఆదర్శం అని అన్నారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత పోస్ట్ మాస్టర్ ఎం. తిరుమలరావు, ఎస్.టి.జి. పోస్ట్‌మెన్ టి. పోతురాజు, విశ్రాంత ఎలక్ట్రికల్ ఇంజినీర్ ఎల్. పూర్ణచంద్రరావు, విశ్రాంత ఏ.డి. జి. ప్రసాద్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు: యువత కలలుగన్న సమ సమాజం కోసం అహర్నిశలు శ్రమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు పేర్కొన్నారు. స్థానిక ఆటో కార్మికులు శనివారం ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశమునకు ఎం. సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఆరేటి మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలను తెంచి దేశాన్ని సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాడి అమరులైన వారిలో చంద్రశేఖర్ ఆజాద్ అస్ఫతుల్లా ఖాన్, భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవులు ముఖ్యులని అన్నారు. వారి ఆశయ సాధన కోసం యువకులు కార్మికులు అందరూ పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో రత్నబాబు, పి సుబ్బయ్య, మిక్కిలి బాబురావు, శ్రీను, నాగాంజనే యులు, ఏఐటీయూసీ నాయకులు జి ఏడుకొండలు, అశోక్ పాల్గొన్నారు.

మంగళగిరి : జర్నలిస్టులపై భౌతికదాడులు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు తాడిబోయిన నాగేశ్వరరావు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం నిర్వహించాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, ఏపీయూడబ్ల్యూజే సంయుక్తంగా పిలుపు నిచ్చాయి. ఈ మేరకు శనివారం మంగళగిరి నగరంలోని ఐపీ ఎల్ ప్రెస్ క్లబ్‌లో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జొన్నా రాజేష్, మంగళగిరి నాయకులు జొన్నవెంకటేష్, బత్తుల సాంబశివరావు(సాంబ), షేక్ సుభాని, ఎం.మస్తాన్ రావు, జర్నలిస్టులు సాయిచంద్, బి.శ్రీనివాసరావు, నారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలంలో మంచినీరు ఇబ్బంది లేకుండా సక్రమంగా సరఫరా జరిగేలా సమ్మర్ యాక్షన్ ప్లాన్ పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డికి తెలిపారు. శనివారం విజయవాడలోని సీఎస్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి మంచినీటి సరఫరా, ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీసీ సమావేశ మందిరం నుంచి పాల్గొన్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని మంచినీటి పథకాల ద్వారా ప్రజలకు త్రాగునీరు సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నాగర్జున సాగర్ కుడి కాల్వ, కృష్ణ వెస్ట్రన్ డెల్టా కెనాల్స్‌కి నీటిని విడుదల చేసిన వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న 144 సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో నీటి ఇబ్బంది ఉన్న 34 గ్రామాల్లో ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సురేష్, సిపిఓ శేషశ్రీ, డ్వామా పీడీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయ నిర్వహణపై సమీక్ష

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజకుమారి మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములోని వీడియో నిఘా బృందం, వీడియో వీక్షణ బృందం, పోలీసు సిబ్బంది, రిటర్నింగ్ అధికారికి మంగళగిరి కార్యాలయంలో శని వారం సమావేశం ఏర్పాటు చేశారు. వారి విధులను గూర్చి కొన్ని సూచనలు చేశారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి ఎన్నికల ప్రచార నిమిత్తం రిటర్నింగ్ అధికారి వద్ద నుంచి అనుమతులు పొందియున్నారని, సదరు రాజకీయ పార్టీల ప్రతినిధులు అనుమతి తీసుకున్న ప్రచార కార్యక్రమాన్ని వీడియో నిఘా బృందం, వీడియో పోలీసు సిబ్బంది కలిసి సదరు కార్యక్రమాన్ని వీడియో రూపంలో తీసి సదరు వీడియోలను వీడియో వీక్షణ బృందం, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్‌కి ఎన్నికల వ్యయం నమోదు కోసం సమర్పించవలెను. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా చేయాలని, ఎవరు ఎటువంటి అలసత్వం/నిర్లక్ష్యం వహించవద్దని అధికారులకు తెలియజేశారు.

టీడీపీ నుంచి పోటీ చేసే వారు యాత్రికులే గానీ సేవకులు కాదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ ఒక రాజకీయ ట్రావెల్స్ పార్టీ అని, అందులో పోటీ చేసే వారు యాత్రికులు మాత్రమే గానీ సేవకులు కాదని గుంటూరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూరి ఫాతిమా విమర్శించారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని 57వ డివిజన్ మద్దిరాల కాలనీలో నూరి ఫాతిమాతో కలిసి కిలారి వెంకట రోశయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి తగిన గుణపాఠం చెప్పాలని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలకు గత టీడీపీ ఎంపీ చేసిందేమీ లేదన్నారు. ఈ నేపథ్యంలో 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 సీట్లతో గెలిచిందన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా కుటుంబం అంటే మంచికి మారుపేరు అని, అటువంటి కుటుంబానికి రెండుసార్లు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో ముచ్చటగా మూడోసారి అవకాశం ఇస్తే నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పఠాన్ రిహానా, వార్డు ప్రెసిడెంట్ నూర్‌ఖాన్, మహిళా వార్డు ప్రెసిడెంట్ ఉషా, రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ మేరీ కుమారి, స్థానిక వైసీపీ నేతలు అమర్, అక్బర్, బషీ, శ్రీనివాసరెడ్డి, సాగర్, సురేంద్ర, దుర్గారావు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర-మేడికొండూరు: రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తాడికొండ నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి గంగరాజు అన్నారు. మండల పరిధిలోని పేరేచర్ల సాయి కృష్ణ కళ్యాణ మండపం నందు శనివారం నియోజకవర్గ పరిధిలోని రాజకీయ నాయ కులు ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గంగరాజు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ నాయకులు ఎన్నికల నియమాలని పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఎన్నికలలో వివిధ పార్టీలలో పాల్గొనే అభ్యర్థులు వారి యొక్క బ్యాంక్ ఖాతాలను కొత్తగా తెరిచి సంబంధిత అధికారులకు నామినేషన్ వేయు రోజులోపు అందజేయాలని సూచించారు. పోటీలలో పాల్గొనే వ్యక్తులు ఎన్నికల నియమాలు ప్రకారం ఒక అభ్యర్థి ఎంతవరకు ఖర్చు పెట్టాలో అంతవరకే ఖర్చు పెట్టాలని నగదు ఎక్కువ మొత్తం ఖర్చు చేస్తే సంబంధిత అభ్యర్థి యొక్క అర్హత రద్దు చేయబడుతుందని, భారత ఎన్నికల సంఘం సూచించిన మేరకే ఖర్చు చేయాలని అన్నారు.

'శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తుళ్లూరు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం నియోజకవర్గ ఎన్నికల అధికారి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అటువంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని ప్రజలను రాజకీయ అభ్యర్థులను కోరారు. తహసిల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, పోలీస్ అధికారులు, పంచాయతీ, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అయిదు నెలల తరువాత తల్లి ఒడికి చేరిన శిశువు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో బరువు తక్కువగా ఉందని శిశువును వదిలి వెళ్లిన తల్లి ఒడిలోకి కొత్తపేట పోలీసుసులు శనివారం చేర్చారని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆసుపత్రిలో 5 నెలల పాటు ఆలనా పాలనా చూసుకున్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది కొత్తపేట పోలీసుల సమక్షంలో జన్మనిచ్చిన తల్లికి శిశువును అప్పగించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్ 21వ తేదీన అలేఖ్య జీజీహెచ్‌లోని కాన్పుల వార్డులో ఆడ శిశువును ప్రసవించింది. అయితే బరువు తక్కువగా ఉండటంతో అలేఖ్య సహాయకురాలు లక్ష్మి పీడియాట్రిక్ వార్డుకు చిన్నారిని తీసుకొచ్చారు. చిన్నపిల్లల వైద్యులు శిశువును కౌన్సిలింగ్ ఇచ్చే క్రమంలో లక్ష్మిని పిలిస్తే సమాచారం ఇవ్వకుండా అక్కడ నుంచి వెళ్లిపోయారని ఆయన తెలిపారు. అప్పటి నుంచి తల్లి రాకపోవడంతో సివిల్ సర్జన్ ఆర్ఎంఓ పోలీసులకు ఫిర్యాదు చేశారని, మరోవైపు కొత్తపేట పోలీసులు శిశువును వదిలి వెళ్లిన తల్లి కోసం విచారణ చేపట్టారు. చివరకు ఆమె నరసరావుపేటలో ఉన్నట్లు గుర్తించి ఆమెను పోలిసు స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. శిశువును ఆలనా పాలనా చూసుకున్న డాక్టర్ పద్మావతి, డాక్టర్ ఝాన్సీరాణి, డాక్టర్ రవీంద్ర నాయక్, పీజీ వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బందిని ఆయన అభినందించారు.

సాంబశివరావు చిత్రపటానికి నివాళి అర్పించిన ముప్పాళ్ళ

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి పట్టణం మైలార్ నగర్‌లో కొన్ని రోజుల క్రితం కామ్రేడ్ సీపీఐ సీనియర్ నాయకులు కోడూరి సాంబశివరావు అనారోగ్య కారణంగా మృతి చెందారు. సాంబశివరావు చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు శనివారం పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తోటి ఉద్యమకారుడి, సహచరుడిగా, ఆప్త మిత్రుడు అయిన కోడూరు సాంబశివరావుని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. కుటుంబ సభ్యులకు అన్నివేళలా తోడుగా ఉంటామని ముప్పాళ్ళ అన్నారు.

మల్లెల సత్యవతి, రత్నకుమారికి ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంటూరు : సోషల్ సర్వీస్ సొసైటీ(ఎస్ఎస్ఎస్) స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంస్థ అధ్యక్షురాలు, సోషల్ సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డు గ్రహీత, గుంటూరు మిర్చియార్డు డైరెక్టర్ కొప్పుల విజయమాధవి ఆధ్వర్యంలో సమాజంలో పేదలకు సేవలు అందించిన మల్లెల సత్యవతి, జొన్నలగడ్డ రత్నకుమారిలను స్థానిక బ్రాడీపేటలోని సేవా సంస్థ కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించారు. పేద బాల బాలికలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ వెల్ఫేర్ బోర్డ్ రాష్ట్ర డైరెక్టర్ గనిక ఝాన్సీరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కారసాని శివ పార్వతి, రమాదేవి, జొన్నలగడ్డ ఉదయ. దుర్గాదేవి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కేతావత్ రవీంద్ర నాయక్, మట్టా ఉమామహేశ్వరరావు గౌడ్, సుంకర నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా బిళ్ళా సునీల్

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా మీడియా కోఆర్డినేటర్‌గా బిళ్ళా సునీల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మీడియా డిపార్ట్‌మెంట్ చైర్మన్ తులసి రెడ్డి నియామక ఉత్తర్వులు ఇచ్చారు.

కాశీ విశ్వేశ్వర దేవాలయ మహోత్సవాలు

విశాలాంధ్ర-ఫిరంగిపురం : మండలంలోని నుదురుపాడు గ్రామంలో వేంచేసియున్న విశాలాక్షి అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానం 82వ కళ్యాణ మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. మాజీ మండల వైసీపీ కన్వీనర్, ముఖద్వార నిర్మాణదాత కొల్లి శివారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయంలో నిర్మించిన ముఖద్వారాన్ని కుటుంబ సమేతంగా ప్రారంభించారు. కళ్యాణం, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొప్పుల వెంకటరెడ్డి, ఈటగాదె రామిరెడ్డి, సర్పంచ్ శివ నాగమల్లేశ్వరి, శౌరయ్య పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు రావూరి పూర్ణచంద్ర శాస్త్రి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

టిడ్కో గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు పట్టణంలోని టిడ్కో గృహ సముదాయంలో విద్యుత్, మంచి నీరు, పారిశుధ్యం మౌలిక సదుపాయాలు కల్పించాలని శనివారం పొన్నూరు మున్సిపల్ కమిషనర్ నయూం అహ్మద్‌కు టీడీపీ, జనసేన శ్రేణులు వినతిపత్రం ఇచ్చారు. 2369 మంది గృహవాసులు వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ప్రభుత్వ వైఫల్యాన్ని వారు ఎండగట్టారు.

ముస్లిం సమస్యల పరిష్కారానికే ఎంహెచ్‌పీఎస్ ఏర్పాటు

- ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఖాజావలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ముస్లిం సమస్యల పరిష్కారానికే ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్) ఏర్పడిందని ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖాజావలి అన్నారు. రాజకీయాలకి అతీతంగా సమస్యలపై గత 10 సంవత్సరాలుగా ఎంహెచ్‌పీఎస్ పని చేస్తుందని పేర్కొన్నారు. శనివారం గుంటూరు లాలాపేటలో ముస్లిం హక్కుల పోరాట సమితి సమావేశం జరిగింది. ఎంహెచ్‌పీఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులుగా షేక్ ఇలియాస్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు షేక్.ఖాజావలి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ముస్లింలు వెనుకబడి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా వారి అభివృద్ధికి నేటికీ కృషి చేయకపోవడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. ఐక్యమత్యమే ముస్లింలకు శ్రీరామరక్ష అని ఖాజావలి అన్నారు. షేక్.ఇలియాస్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో పర్యటించి ఎంహెచ్‌పీఎస్‌కు సంబంధించి కమిటీలు ఏర్పాటు చేస్తానన్నారు. ముస్లింలు ఎదుర్కొనే ఎటువంటి సమస్యనైనా ఆ సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధిగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ యువజన విభాగం అధ్యక్షులు పఠాన్, అమీర్‌ఖాన్, షేక్ రహీం భాయ్, షేక్ అజీజ్, పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్.సిరాజ్, రాష్ట్ర కార్మిక నాయకులు షేక్ బాబు, నగర అధ్యక్షులు షేక్ మీరావలి, షేక్ షాకీర్, షేక్ యాసిన్ పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టాన్ని గుండెల్లో దాచుకుంటా

విశాలాంధ్ర-గుంటూరు : ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలే కొండంత అండ అని, పార్టీ విజయంలో కార్యకర్తల కృషిని, త్యాగాన్ని గుండెల్లో దాచుకుంటానని గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మూడవ జాబితాలో గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థిగా పెమ్మసానిని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆయనను కలిసి సన్మానించారు. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పార్టీ విజయంలో భాగస్వామ్యులైన ప్రతీ కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉండేలా తాను స్వయంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కేంద్ర నిధులతో ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం కోసం పార్లమెంటులో తన గళాన్ని బలంగా వినిపిస్తామన్నారు. క్షేత్రస్థాయిలో అందరూ సమిష్టిగా కృషి చేసి వైసీపీని రాష్ట్రం నుంచి తరిమేయాల్సిన అవసరం ఉందని పెమ్మసాని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రసంగాల పుస్తకాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్ కుమార్, రాష్ట్ర రెల్లి యువ నాయకుడు సోమి ఉదయ్ కుమార్, మైనారిటీ నేత సయ్యద్ షర్ఫుద్దీన్‌లు పెమ్మసానికి అందించారు. ఈ కార్యక్రమంలో షేక్ నాజర్ వలి, నందూరి స్వామి, గద్దం రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

పెదరత్తయ్య గురించి మాట్లాడే అర్హత పూనాటి రమేష్‌కి లేదు

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ నుంచి సస్పెండ్ అయిన పూనాటి రమేష్ ముట్లూరు గ్రామంలో మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్యపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు టీడీపీ జిల్లా కార్యదర్శి వీరిశెట్టి జగన్‌మోహన్‌రావు అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెదరత్తయ్య తన రాజకీయ జీవితంలో ఒక్క రూపాయి కూడా ఆశించకుండా ప్రజలకు సేవ చేశారని, అటువంటి వ్యక్తిపై బురద చల్లాలని ప్రయత్నించడం అవివేకమని అన్నారు. 80 సంవత్సరాల వయస్సులో కూడా పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మాకినేని పెదరత్తయ్య గురించి మాట్లాడే అర్హత పూనాటి రమేష్‌కి లేదని అన్నారు. కార్యక్రమంలో వట్టిచెరుకూరు మండల పార్టీ అధ్యక్షుడు మన్నవ పూర్ణచంద్రరావు, మర్రి సాంబశివరావు, తాటి వీరయ్య, బేతపూడి లక్ష్మయ్య, తోటకూర శ్రీనివాసరావు, ముప్పా మోహన్ మురళి, దాసరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ఘనంగా ముగిసిన టెక్నికల్ ఉత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఆయా విభాగాల్లో టెక్నికల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం వారు నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్‌ను స్పార్క్-2024 అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రైల్వేస్ విజయవాడ ఎలెక్ట్రికల్ విభాగానికి చెందిన ఇంజనీర్ రవి తేజ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. కేఎల్‌యూ పూర్వ విద్యార్థి, ఏపీ సెక్రటేరియేట్ ఎఎస్ఒ సమీర్ ఖాన్ గౌరవ అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కేఎల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకే రామకృష్ణ రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎ.పాండియన్, స్పార్క్ 2024 ఫ్యాకల్టీ కన్వీనర్ డాక్టర్ పి.శ్రీనివాస వర్మలు కూడా పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ప్రత్యేకంగా ప్రాజెక్టు ఎక్స్పో ఇతరులను ఎంతగానో ఆకట్టుకుంది. చివరగా విద్యార్థులు జీవితంలో రాణించేందుకు ఉపయోగపడే ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకుగానూ వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎ.పాండియన్ పాల్గొన్నారు.

విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి సాధిస్తేనే సమాజంలో ఉన్నత స్థానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: దళితులు, ఆదివాసీలు విద్య ఉద్యోగ సామాజిక రంగాలలో అభివృద్ధి సాధిస్తేనే సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉంటామని రాష్ట్ర హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ కె.బాలాజీ నాయక్ అన్నారు. డాక్టర్ రంజన్‌బాబు అండ్ డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సంతోష్ నగర్ కార్ష్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వుమెన్ ఆఫ్ ద ఇయర్ అవార్డ్స్ సభకు ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. ఫౌండేషన్ ట్రెజరర్ ఎం.సత్యవాణి అధ్యక్షత వహించారు. వివిధ రంగాలలో విశేష కృషి చేసిన మహిళామణులు డాక్టర్ సంధ్య కోల్, డాక్టర్ షమ సుల్తానా, డాక్టర్.వై.మేరీ భారత్ జ్యోతి డాక్టర్ ఎం.స్వర్ణ లత, డా.పి.సుగుణ దీనమేరీ కృపా బాయ్, రేడియో రంజన్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ అనిత బాలబాట డీడీలు శ్రీనివాస్ నాగేశ్వరరావు, సువర్ణరాజు, సాంబశివరావు పాల్గొన్నారు.

ఎస్సీలు, మహిళలన్నా ఆర్కేకు చులకన

విశాలాంధ్ర-మంగళగిరి: ఎస్సీలు, మహిళలన్నా ఆళ్ళ రామకృష్ణారెడ్డికి చులకన అని మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి విమర్శించారు. శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో జొన్నకూటి మల్లేశ్వరితో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యగూర మహాలక్ష్మి మాట్లాడుతూ ఆర్కేకు ఎస్సీలు, మహిళలన్నా అసలు గౌరవం లేదని ఆరోపించారు. ఎస్సీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు డబ్బా కొట్టుకుంటున్న ఆర్కే తన విషయంలో వ్యవహరించిన తీరు నియోజకవర్గ ప్రజలు అందరికి తెలిసిందే అని అన్నారు. మాట వినని వారిని వేధింపులకు గురి చేసి తమ వైపుకు తిప్పుకోవడం ఆర్కే అలవాటే అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల వ్యతిరేకి ఆర్కే అని విమర్శించారు. ఆర్కే సహకరించకపోవడంతో మున్సిపల్ చైర్మన్‌గా చేసిన నేను సామాన్య ఎస్సీ మహిళగానే మిగిలిపోయినట్లు చెప్పారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు కౌన్సిల్ మీటింగ్స్ జరిగినప్పుడల్లా ఇబ్బందులకు గురి చేసినట్లు చెప్పారు. ఆర్కేను నమ్మి మరో సారి నియోజకవర్గ ప్రజలు మోసపోవద్దని కోరారు. టీడీపీ ముద్ర వేసి తనను ఉద్యోగం నుంచి తొలగించారని జొన్నకూటి మల్లేశ్వరి ఆరోపించారు.

ఫార్మశి నిపుణులకు మంచి భవిష్యత్ ఉంది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఫార్మశి నిపుణులకు మంచి భవిష్యత్ ఉందని ఫార్మశి కౌన్సిల్ మెంబర్, రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, బెంగుళూరు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.రామచంద్ర శెట్టి అన్నారు. స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మశి కళాశాల నందు 'ఫార్మశి వృత్తి పరిణామం-ప్రస్తుత స్థితిపై సెమినార్‌ను ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ప్రొఫెసర్ రామచంద్ర శెట్టి బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లర్నింగ్, పరిశోధనలలో వచ్చిన నూతన పరిణామాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల హానరరీ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ ఫార్మశి కళాశాలలు వివిధ యూనివర్శిటీలతో అవగాహన ఒప్పందం(ఎంఓయూ) కుదుర్చుకోవాలని కోరారు. చివరిగా ప్రొఫెసర్ రామచంద్ర శెట్టిని కళాశాల యాజమాన్యం శాలువ, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, డాక్టర్ కొండా రవికుమార్, డాక్టర్ పి.సీతారామయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోటార్ కార్ కార్మికుల జీవనోపాధికై మెరుగైన అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : మార్కెట్‌లో ఆధునిక కార్లు రావడం కార్ల మెకానిక్‌ల పరిస్థితి అత్యంత దుర్లభంగా మారిందని ఏపీఆర్ఎస్ పార్టీ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్తాఫ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానిక ఒకటో డివిజన్‌లోని వాసవి నగర్ తదితర ప్రాంతాల్లో చిన్నకారుల మెకానిక్‌లు పనిచేస్తున్న ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. అల్తాఫ్ మాట్లాడుతూ మారుతున్న ఆధునిక కాలంలో అత్యాధునిక కార్లలో సెన్సార్ వ్యవస్థ ప్రవేశపెట్టడం ద్వారా మెకానిక్‌ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వాటి రిపేర్లు కేవలం కంపెనీలో మాత్రమే చేయబడతాయని, తద్వారా మెకానిక్ లకు పని లేకుండా పోయిందన్నారు. మోటార్ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండేందుకై మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు కల్పించి వారి జీవనోపాధికి మెరుగైన అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక సీపీఐ శివయ్య భవన్‌లో శనివారం ఘనంగా సర్దార్ భగత్ సింగ్, శివరాం, రాజ్ గురు, సుఖదేవ్, తాంపర్‌ల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సీపీఐ పార్టీ నియో జకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ విప్లవ ధర్మల కోసం చిన్న వయసులోనే ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన యువ కిషోర్లు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు భారతీయులందరికీ అత్యంత ఆరాధ్య నీలు మన యువతకు స్ఫూర్తి నిచ్చే జాతీయ హీరోలు లాహోర్ జైల్లో 1931 మార్చి 23న ఆ ముగ్గురు విప్లవ కారులకు ఉరిశిక్ష అమలైంది. అది జరిగి తొమ్మిది దశాబ్దాలు గడిచింది, అయినా వారి అమరత్వాన్ని స్మరించుకోవ టాన్ని ఒక పవిత్ర కర్తవ్యంగా మన దేశ ప్రజలు భావిస్తున్నారు. వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని దేశంలో జరుగుతున్న అవినీతిని అరి కట్టాలని ప్రజలు ఎదుర్కొం టున్న పలు సమస్యలను నేటి యువత ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారానికై ముందుకు రావాలని బూదాల శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్న బోయిన వెంకటే శ్వర్లు, రాయబారం వందనం, ఎస్. కె మస్తాన్వలి, ధారా సాంబయ్య, ఎస్. కె సుభాని, భాష, రాజు, భాస్కర్, కొప్పెరపు మల్లికార్జున, కొండలు, పాల్గొన్నారు.

కేజ్రీవాల్ అరెస్టును ఖండించిన సీపీఐ పల్నాడు జిల్లా సమితి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్ అరెస్టును తీవ్రంగా ఖండిసు న్నామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యా యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులను ఆయా రాష్ట్రాల ప్రతిపక్షాలు రాష్ట్ర ముఖ్యమంత్రులను, మంత్రులను, ఎమ్మెల్యేలను అనేకరకాల అవినీతి అక్రమ కేసులలో ఇరికిస్తూ సీబీఐ, ఈడి లాంటి సంస్థలను ఉపయో గించుకొని ప్రతిపక్షాలను బెదిరిస్తూందని అన్నారు. ఢిల్లీ నడిబొడ్డున వున్న రాష్ట్రంలోని ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్ ను ఎన్నికలలో ఓడించలేక రానున్న ఎన్నికలలో ఆయన ప్రత్యక్షంగా ఉంటే మరల ఓడిపోతామనే భయంతో ఆయనను అక్రమ కేసులో ఇరికించి ఈడి అధికారులతో అరెస్టు చేసి జైలులో బంధించడాన్ని సీపీఐ పల్నాడు జిల్లా సమి తిగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. దేశంలో ప్రతిపక్షాల ఉనికి లేకుండా చేసి దేశ సర్వం సహా రాజ్యాధికారాన్ని భారతీయ జనతా పార్టీ చేపట్టాలని చూస్తోందని, రాజ్యాంగ వ్యవస్థలను తన కబంద హస్తాలలో బంధించి ఈసీ న్యాయవ్యవస్థ, రక్షణ వ్యవస్థలను తన కను సన్నలలో మెలిగే విధంగా చట్టాన్ని తన వైపు తిప్పుకునే విధంగా ప్రయత్నాలు చేస్తుందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకుల పై తీవ్రమైన ఆర్థిక నేరాలు మోపుతూ ఈడి సిబిఐ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తూ అన్ని రాజకీయ పార్టీలను తన గుప్పెట్లో పెట్టుకుని రాజ్యాధికారాన్ని కొనసాగించా లని ఆయా రాష్ట్రాలలో ఉన్న అధికార పార్టీలను సైతం మారుస్తూ తన కబంధహస్తాలలో బిజెపి పెట్టుకునే ప్రయత్నం చేస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. అంతేకాకుండా 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి ముఖ్యమంత్రులు ఎంపీలు ప్రత్యక్షంగా బహిరంగ సభల్లో మాట్లాడుతు న్నారని ఇది భారతదేశ ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి ప్రమాదకరమైన విధానమని దేశ ప్రజలు బిజెపి వైఖరిని గమనించి రానున్న ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాములు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగానికి ప్రమాదం వాటిల్లిందని అన్నారు. దేశం మతకలహాలతో మైనారిటీ దళిత వర్గాల అణచి వేతతో తల్లడిల్లి పోతుందని, రైతులు కార్మికులకు వ్యతిరేకంగా నిరంకుశ చట్టాలు తెచ్చి ఇబ్బందులు పాలు చేస్తున్నారని విమర్శించారు. దేశ ప్రజాస్వా మ్యం రాజ్యాంగాన్ని కాపాడాలంటే రానున్న ఎన్నికలలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, సిపిఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, దాసరి వరహాలు, చిన్న సైదా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ భారీ చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజ కవర్గంలోని వినుకొండ రూరల్ మండలం చాట్రగడ్డపాడు గ్రామం నుంచి 10 కుటుం బాలు వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో శనివారం వైయ స్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే వినుకొండ నియోజకవర్గంలోని బొల్లా పల్లి మండలం గంగుపల్లి గ్రామం నుంచి 5 కుటుంబాలు శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులుపై అవగాహన పెంచుకోవాలి



విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై మహిళా రైతులు అవగాహన పెంచుకొని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధిం చేలా పంటలను పండించాలని ఎఫ్‌పిఓ ఎపిఎం శివకుమార్ అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ విధానాలపై సీసీలు, వీఓఏలకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఫ్‌పిఓ ఏపీఎం మాట్లాడుతూ శావల్యాపురం మోడల్ మండలంగా ఎంపికైనందున రానున్న రోజుల్లో డ్వాక్రా గ్రూపుల్లోని మహిళా రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని ఎజెండాగా పెట్టి శ్రీనిధితో సమ్మేళనం చేసి వారి పండించే పంటలకు పెట్టుబడులు పెట్టేలా ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేస్తుందన్నారు. ఏటీఎం మోడల్ పంటలైన కూరగా యలు, దుంపజాతి, తీగ జాతి, పప్పుజాతి పంటలను పండించడం ద్వారా ఎక్కువ లాభాలను సాధించవచ్చన్నారు. ఆవుపేడ, ఆవు మూత్రం, ఆకులు, అలములతో కషాయాలు తయారు చేసుకొని పంటలకు ఎరువులుగా వాడాలన్నారు. సమావేశంలో ఎపిఎం వాసుబాబు, సీసీలు, పాల్గొన్నారు.

ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామా ల్లోని ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకో వాలని, ఎటువంటి అల్లర్లు సృష్టించినా, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకు ంటామని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుకూరి సుధాకర్‌రావు అన్నారు. మండలంలోని కొత్త లూరు శావల్యాపురం గ్రామాలలో రూరల్ సీఐ కేంద్ర బలగాలతో శనివారం కవాతు నిర్వహించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని, ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలానే ఎన్నికల సమయంలో ఎటువంటి కేసులు నమోదైనా ఆ కేసులు జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయని, బంగారు భవిష్యత్తు కలిగిన విద్యార్థులు, యువకులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చల్లా సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

- భగత్ సింగ్ స్ఫూర్తితో, రైతు ఉద్యమాన్ని కొనసాగిస్తాం
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము

విశాలాంధ్ర - వినుకొండ : సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం తెల్లవారుజామున ఆయనకు నివాళు లర్పిస్తూ ఆయన స్ఫూర్తితో రైతు ఉద్యమాన్ని కొనసాగించాలని సంయుక్త కిసాన్ మహాసభ రాష్ట్ర వ్యాప్త పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా వినుకొండలో కాగడాలతో ప్రదర్శన చేస్తూ జోహార్ భగత్ సింగ్ వర్ధిల్లాలని శివయ్య స్తూపం సెంటర్‌లో నిరసన కార్యక్రమాన్ని కర్షకులు కార్మికులు ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవల పూడి రాము మాట్లాడుతూ నరేంద్ర మోదీ 2014వ సంవత్సరంలో ఏదైతే భారత దేశ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీను కూడా నిలబెట్టుకోలేదని ఉదాహర ణకు స్విస్ బ్యాంకులో ఉన్న లక్ష కోట్ల నల్లధనాన్ని వెనక్కి తీసు కొచ్చి ప్రతి పేదవాడి బ్యాంక్ ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు ప్రతి ఒక్కరికి జమ చేస్తానని చెప్పి, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని పది సంవత్సరాల క్రితం చెప్పి చేయలేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి యువతకు బంగారు భవిష్యత్తును కల్పిస్తామన్నారు. ఇప్పటికి పది సంవత్స రాలైంది మీరు చెప్పిన మాట ప్రకారం ప్రతి ఏడాదిరెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చి ఉంటే ఇప్పటికీ 20 కోట్ల మందికి ఉద్యో గాలు వచ్చి ఉండేవి మీరు ఇప్పటికీ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో నిరుద్యోగ యువత అడిగే ప్రశ్నకు మీరే సమాధానం చెప్పాల్సి ఉంది. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర చట్టం చేయమని, ఉద్యమ కాలంలో పెట్టిన కేసు లను బేషరతుగా ప్రభుత్వ ఎత్తివేయాలని డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని రైతులు ఉద్యమం చేస్తుంటే చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప పరిష్కారం చూపటం లేదు అని రైతులు ముక్తకంఠంతో చెబుతున్న ఏమాత్రం కూడా కనికరం చూపని ఈ ప్రభు త్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెబితే రైతులు నమ్మరన్నారు. చిలకలూరిపేట సభలో ఆంధ్రప్రదేశ్ కు గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీపై మాట్లాడకుండా ఏపీకి అది చేసాం ఇది చేశాం అని చెప్పి మాట మార్చిన మోదీని ఏపీ ప్రజలు నమ్మరని, ఆంధ్రప్రదేశ్‌లో రైతు సంఘం ప్రధాన కార్య దర్శి ఉలవల పూడి రాము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని నిల దీశారు. సీపీఐ వినుకొండ నియోజకవర్గం కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఆయన మాట్లాడడం జరిగింది. సీపీఐ లిబరేషన్ నాయకులు గందూరి ఫిరోజ్ మైనార్టీల మీద జరుగుతున్న జరుగుతున్న దాడులుపైన మాట్లాడటం జరిగి ంది. కార్యక్రమ ంలో సీపీఐ వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్‌బాబు, పొట్లూరి వెంకటే శ్వర్లు, సోమ వారపు దావీదు, రాయ బారం వందనం, షేక్ మస్తాన్, నల్లబోతుల శీను, తోట నరసింహారావు, రాజేష్, సాంబయ్య, షేక్ యునిస్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నిరంతర సమస్యల పరిష్కా రం కోసం యువత భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమిం చాలని సీపీఐ ఏరియా ఇన్‌ఛార్జ్ కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం భారత స్వతంత్ర విప్లవ ధ్రువతారలు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్‌లా 93వ వర్ధంతి సీపీఐ కార్యాలయంలో నిర్వహిం చారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుబ్బాయమ్మ మాట్లాడుతూ సమ సమాజ స్థాపన ధ్యేయంగా సోషలిజాన్ని కాంక్షించిన భగత్ సింగ్ ఆశయాల కోసం యువత పాటుపడాల న్నారు. 23 ఏళ్ల వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధులు వారన్నారు. సామ్రాజ్యవాదులకు వ్యతిరే కంగా పోరాడితే నేడు మోదీ ప్రభుత్వం వారినే ఆహ్వానించి దేశ సంపదను కట్టబెడుతోందని అన్నారు. కోట్లాది మంది నిరుద్యోగులు ఉన్నా ఉపాధి అవకాశాలు కల్పించకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. అసమానతలను రూపుమాపేం దుకు యువత భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామా రావు, ఏపీ మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, నాయకులు నాయుడు శివ కుమార్, గాత్రం భగత్‌సింగ్, బొంతా భగత్ సింగ్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయ కులు చెంచయ్య, పోతురాజు, పాలపర్తి సురేష్, నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు తలారి ధ్యని, మేకపోతుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మోగావత్ సాయి నాయక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పృధ్వీ, గోపి, ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా అధ్యక్షులు అద్దంకి బాబు, నాయకులు ప్రత్తిపాటి రమేష్, చిలక రత్నబాబు, సీపీఐ నాయకులు తాడి వెంకట య్య మాస్టారు, ఆరాధ్యుల రామకృష్ణ, నూలు రత్నకాంత్, మహిళా సమాఖ్య నాయకులు సుబ్బాయమ్మ, తోట నరసమ్మ, ఎండు గుంపాలెం సీపీఐ గ్రామ కార్యదర్శి పర్వతనేని లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు.

- పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్

నరసరావుపేట: భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ అన్నారు. సీపీఐ, ఏఐటీ యూసీ, రైతు సంఘం, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సంద ర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను భావితరాలకు తెలియకుండా మతోన్మాద శక్తుల ఆలోచన విధానాలను నేటి యువతరం పై రుద్దడానికి నూతన విద్యా విధానాలను తెరపైకి తీసుకు వస్తున్నారని అన్నారు. అతి చిన్న వయసులో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు. నాడు స్వేచ్ఛ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు, మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను పన్నుతోందని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపుడి రాము, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కసా రాంబాబు మాట్లాడుతూ దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. నిరంకుశ వైఖరితో నడుస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేక ంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎఐవైయఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయం, వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఎఐవైయఫ్ నాయకులు గుండాల హర్ష, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పట్టణంలోని మజీద్ సెంటర్లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురు ల 93వ సంస్మరణ సభ జరిగింది. సిపిఐ పట్టణ కార్యదర్శి జై కృష్ణ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ మనదేశంలో ఉన్న ప్రస్తుత పెట్టుబడి దారీ విధానాలకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దేశం మొత్తం కూడా బడుగు బలహీన వర్గాల ప్రజలు, పేదలు, రైతులు మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధపడటమే కామ్రేడ్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లకు ఇచ్చేఘనమైన నివాళి అన్నారు. స్వతంత్ర సంగ్రామములో వీరోచితంగా పోరాడి ఉరి కంభం ఎక్కిన కామ్రేడ్ భగత్‌సింగ్ యావత్ ప్రజానీకానికి ఆదర్శమని పిడిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కెశ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ బచావో నాయకులు నవజ్యోతి, సామాజిక ఉద్యమకారుడు ఎస్కే గఫూర్, ఎంసీపీ ఏ రాష్ట్ర నాయకులు అబ్రహం లింకన్, ఎమ్మార్పీఎస్ నాగేశ్వరరావు, పి సుజాత మహిళా సమాఖ్య నాయకురాలు పద్మ, ఏకలవ్య సంఘం బాల కోటేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ : స్వాతంత్ర్య సమర యోధులు,భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్, వర్ధంతి కార్య క్రమంలో భాగంగా ముందుగా ఘనమైన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం ఎం. ఐ. ఎం. అధ్యక్షులు ఎస్. కె బాజిద్ మాట్లాడుతు స్వాతంత్ర సంగ్రామంలో ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర సమర యోధుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారు దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. ముఖ్యంగా యువత వారి ఆశయాలకు అనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఇతర పార్టీలు, ప్రజా సంఘాల నాయకు లతో కలిసి ఈ విషయం పై చర్చించాలి అని తెలిపారు. బాజీద్, దరియ వలి, తోట ఆంజనేయులు, ఎస్ కే ఫిరోజ్, మునగ పాటి ప్రసాద్, భాస్కర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కారంపూడి: మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామ ంలో భగత్‌సింగ్ వర్ధంతిని భారత కమ్యూని స్టు పార్టీ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మండల కార్యదర్శి షేక్ సైదాలు శనివారం ఘనంగా నిర్వహించారు. నేటికి భారత యువత భగత్‌సింగ్ నుండి ఎంతో ప్రేరణ పొందుతున్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాన్ని చేసిన గొప్ప విప్లవకారుడు భగత్‌సింగ్ అని అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు గొప్ప విప్లవకారులన్నారు. తొలుత వారి చిత్రపటాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీపతిసత్యం, సాంబశివరావు, మేకపోతు చినకోటిరెడ్డి పాల్గొన్నారు.

తెదేపా గెలుపే నా అభిమతం-మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి

విశాలాంధ్ర-పెదకూరపాడు : రావణ కాష్టంలా ఉన్న రాష్ట్రంలో తెదేపా గెలుపు ఎంతో అవసరం అని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, తెదేపా గెలవడమే నా అభిమతం అని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శనివారం గుంటూరు తన నివాసంలో పార్టీ నాయకులతో మాట్లాడుతూ కొన్ని పత్రికలు, కొంతమంది సామాజిక మాధ్యమాలలో కావాలని తప్పుడు కథనాలతో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ఖండిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు నిర్ణయాన్ని శిరసా వహిస్తానని గతంలోనే తెలిపిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికీ చంద్రబాబు ఆశీస్సుల తోనే తను నడుచుకుంటానని, అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. తెదేపా నేతలు కూడా రాష్ట్ర పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నేతలు కొండవీటి శ్రీనివాసరావు, నెట్టెం హరిబాబు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, డాక్టర్ వసంతరావు, నందిగామ ఆశీర్వాదం, షేక్.అల్లాబక్షి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొల్లా

విశాలాంధ్ర వినుకొండ : ఒకప్పుడు బీజేపీ మత తత్వ పార్టీ అన్న చంద్రబాబు నేడు బీజేపీతో ఎలా పొత్తు పెట్టుకున్నారని. వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఒకటి రెండవ వార్డ్ పరిధిలోని. సీతయ్య నగర్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాంతాలలో ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు మాట్లా డుతూ. గతంలో చంద్రబాబు నాయుడు బీజేపీ మతతత్వ పార్టీ అని. రాష్ట్రానికి రానివ్వ కూడదు. అన్న చంద్రబాబు నేడు బిజెపితో ఎలా పొత్తు పెట్టుకున్నారని ఆయన ప్రశ్నించారు. సైకిల్ చెడిపోయి చతికెల పడిపో యిందని. ఆ సైకిల్ ను లేపేందుకు చంద్రబాబు. కొన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని సైకిల్ను పైకి లేపేందుకు ప్రయత్నిస్తున్నాడని ఎమ్మెల్యే అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయానికి. ఆనాడు పట్టణంలో త్రాగునీటికి ప్రజలు అల్లాడిపోతున్నారని. ట్రాక్టర్లతో వార్డులకు నీరు సరఫరా చేసి కాలం వెలదీశారని. తనకు మరొక అవకాశం ఇచ్చి రానున్న ఎన్నికల్లో తనని గెలిపించి ఆదరించాలని. ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలో త్రాగునీటి కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని పలువురు పట్టణవాసులు కోరుతున్నారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయని నిత్యం వేలాదిమంది నియోజకవర్గంలోని ఆయా గ్రామాల నుండి ప్రజలు మాచర్లకు రాకపోకలు సాగిస్తుంటారు. వేసవి దాహార్తిని తీర్చేందుకు మున్సిపల్ అధికారులు కనీసం మంచినీటి చలివేంద్రాలనైన ఏర్పాటు చేయడం లేదంటూ పెదవి విరుస్తున్నారు. దీనిని అదునుగా భావించిన మంచినీటి వ్యాపారులు 1 లీటరుకు రూ.6ల పైనే వసూలు చేస్తూ ప్రజలను దండు కుంటున్నారు. పన్నులను ముక్కు పిండి మరీ వసూళ్లకు పాల్పడుతున్న మున్సిపల్ అధికారులు కనీసం కూడలికి ఒకటైన చలివేంద్రాలను ఏర్పాటు చేయడం లేదంటూ పలువురు పట్టణాలు వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా స్వచ్ఛంద సంస్థలు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు చలివేంద్రాలను ఏర్పాటుకు కృషి చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

జనసేన నాయకుడిపై హత్యాయత్నంకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఓటమి భయంతో వైసీపీ నాయకులు ప్రతిపక్ష నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని, రానున్న రోజుల్లో వైసీపీ గుండాలకు తగిన రీతిలో బుద్ధి చెప్తామని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దుర్గి మండలం, మించాలపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు పసుపులేటి ప్రసాదు, పసుపులేటి హనుమంతరావు, సింగంశెట్టి మధు, దాసరి చెన్నయ్యలపై దారి కాచి వైసీపీ వర్గీయులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను బాలాజీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ అంతు చూస్తాం.. చంపేస్తాం. అంటూ గాయాలుపైకి కనపడకుండా పిడిగుద్దులు గుప్పించారు. నలుగురు జనసేన నేతలను దారుణంగా చితకబాదారు. గొడ్డళ్లతో కారును ధ్వంసం చేశారని వివరించారు. చిలకలూరిపేట సభకు వెళ్లిరావడం, ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారన్న కసితో ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది అధికార వైసీపీలో అభద్రతాభావం పెరిగిపోయిందని, ఓటమి తప్పదని నిరాశతో ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అధికారులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైసీపీకి మరలా అధికారం అనేది కల్ల

విశాలాంధ్ర-సత్తెనపల్లి : నీటి పారుదల శాఖ మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్, మంత్రి అంబటి రాంబాబుల కోతలు తప్ప చేతలు లేవని, ఆ శాఖను అప్రతిష్ట పాలు చేశారని హైకోర్టు న్యాయవాది ఉల్లం శేషగిరిరావు అన్నారు. శనివారం తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ మాటలు కోటలు దాటతాయి చేతలు గడప దాట లేదన్నారు. గోదావరి, పెన్నా అనుసంధా నానికి చంద్రబాబు శ్రీకారం చుడితే జగన్ మంత్రులు చాప చుట్టారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రణాళిక బద్ధంగా పని చేయని కారణంగా పల్నాడు రైతాంగం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పోల వరం పండ బెట్టారని అయన దుయ్యబట్టారు. పల్నాడు ప్రజలు అన్నింటికి అతీ తంగా వారికీ మూల్యంగా ఘోర పరాజయాన్ని మూట కడతారని, మూట ముల్లె సర్దుకొని పుట్టింటికి పయనం కాక తప్పదని అయన జోస్యం చెప్పారు. అభివృద్ధిని సమాధి చేసి బీరాలు పలకడం విడ్డూరమన్నారు. బడుగుల భవితవ్యాన్ని సమాధి చేసిన వైసీపీకి మరోమారు అధికారం కల్ల అని అయన అన్నారు.

కంకణాల పల్లి గ్రామంలో మాజీ మేయర్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియో జకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మ్యానిఫెస్టో గురించి తెలియ జేశారు. కన్నా నాగరాజు మాట్లాడుతూ మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకం ద్వారా తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. ఆడ పడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించనున్నారు. సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం టీడీపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి కల్పించనున్నట్లు తెలిపారు. పేదరికాన్ని రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని, తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు తెలుగుదేశం, జనసేనపార్టీ నాయకులు, పాల్గొన్నారు.

గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షుడుగా బుల్లిబాబు ఎంపిక

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రం లో టీడీపీ ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ అధ్యక్షు డిగా చెన్నుపాటి బుల్లి బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సూచనలతో బుల్లిబాబు ఎన్నుకున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల రమేష్ తెలిపారు. క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బెల్లం గోపాలరావు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ రఘు, గుంటుపల్లి కోటేశ్వరరావు, మద్దినేని వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొని బుల్లి బాబుకి నియామక పత్రాన్ని అందించారు.

కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపచేయడం అప్రజాస్వామ్యం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : బీజేపీ అధర్మ యుద్ధంలో గెలవాలని చూస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎం. రాధాకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటమి తప్పదని భావించి అధర్మ యుద్దానికి తెరతీసిందని, కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్థంబించచేసిందని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో ఇండియా కూటమి ఘన విజయం సాధించి, అధికారం చేపట్టనుందని తెలిపారు. బీజేపీ అప్రజాస్వా మ్యంగా చేస్తున్న అనేక కార్యక్రమాలను కనీసం బీజేపీతో పొత్తులో ఉన్న టీడీపీ, జనసేన గాని, ఇప్పటివరకు రహస్య మద్దతుదారుడిగా వ్యవహరిం చిన వైసీపీ కనీసం ఖండించే సాహసం చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యనించారు. ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తుందని, అయితే తమిళనాడు, కేరళ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు బీజేపీ విధానాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు ఊతం ఇస్తున్నారని వివరించారు. కార్యక్రమ ంలో గోవిందు శంకరశ్రీనివాసన్, షేక్ అయూబ్ సలాం, మద్దుమాల ప్రసన్నాంజనేయనేయులు, అనిల్ కుమార్, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి మండలం అడిగోప్పల గ్రామ శివారు నిదానంపాడు అగ్రహారంలో వేంచేసియున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మహాశక్తి పీఠం శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ళ (జాతర) మహో త్సవం ఆదివారం తెల్లవారుజామున నుంచి సోమవారం ఉదయం వరకు జరుగుతుందని దేవస్థానం సహాయ కమీషనర్, కార్య నిర్వాహణాధికారి పి.సైదమ్మబాయి తెలిపారు. ఉదయం అమ్మవారికి పూలతో అలంకరణ, కుంకుమ పూజ, బిందె తీర్థం, 11 గంటలకు మహా అన్నదానం, మధ్యా హ్నం 12 గంటలకు నక్షత్రహారతి, మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాబి షేకం, చండీహెూమం జరుగును. తిరునాళ్ళ మహోత్సవమునకు లక్షలా దిమంది భక్తులు విచ్చేసి శ్రీలక్ష్మీ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించవలసినదిగా మనవి చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు.

టీడీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

విశాలాంధ్ర-పెదకూరపాడు: రాష్ట్రంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ గెలిపించాలని పెదకూర పాడు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య అన్నారు. మండల పరిధిలోని జలాల్పురం గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. అనంతరం ఇంటింటికీ మహిళా నేతలతో తిరుగుతూ భాష్యం ప్రవీణ్, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. జిల్లా మహిళా కార్యదర్శి షేక్ నూర్జహాన్, ఎస్.కె ముంతాజు, గంగినేని లీలావతి, సరిపుడి కుమారి, నాదెండ్ల కల్పన, మాజీ ఎంపీపీ శివమ్మ పాల్గొన్నారు.

డాక్టర్ షమ సుల్తానకు 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ రంజన్ బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండే షన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు డాక్టర్ పి. ఫ్రాంక్ విశ్వనాథ్ ప్రతి సంవత్సరం సామాజిక సేవలు చేసినవారికి..దళిత మహిళా వికాసానికి విశిష్ట కృషి చేసిన మహిళలకు అవార్డులు ఇస్తున్న సంగతి విధితమే. డాక్టర్ స్వర్ణ లతాదేవి పుట్టినరోజు సందర్భంగా శనివారం గుంటూరు కార్డ్స్ ప్రాం గణం ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియం నందు మహిళా అవార్డుల కార్య క్రమం జరిగింది. 'డాక్టర్ రంజన్‌బాబు, డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ పేరుపై 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును హార్టీ కల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.బాలాజీ నాయక్ చేతుల మీదుగా ప్రముఖ గైనకాలజిస్ట్, హోప్ విన్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ షమ సుల్తాన అందుకున్నారు. గుం టూరు పట్టణంలోనీ ప్రముఖ వైద్యులందరూ డాక్టర్ షమ సుల్తానకు అభినందనలు తెలియ జేశారు. డాక్టర్ పి. ఫ్రాంక్ విశ్వనాథ్ మాట్లా డుతూ దళిత బడుగు, బలహీన ప్రజల సామా జిక, విద్యా, ఆర్థిక, సాంఘిక, అభ్యున్నతియే లక్ష్యంగా రెవరెండ్ డాక్టర్ పుల్లగూర రంజన్‌బాబు 'కార్డ్స్' అనే స్వచ్ఛంధ సేవా సంస్థను స్థాపించినట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

మహారాజ శ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో గురజాల

CREIDITORS ఐ.పి 07/2023

పిటీషన్:
1) యిమ్మడిశెట్టి సీతారాములు
2) యిమ్మడిశెట్టి వరలక్ష్మి .... పిటీషనర్లు

వర్సెస్

1) కొత్త మాసు వెంకట సుబ్బారావు తండ్రి వెంకటరమణ, వ్యాపారం గాయత్రి ఇండస్ట్రీస్, దుర్గి మేనేజింగ్ పార్టనర్ దుర్గి గ్రామం, మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2) నక్షత్రపు ప్రసాదరావు
3) కుంకలకుంట్ల సాంబశివరావు ..... రెస్పాండెంట్లు

యిందుమూలంగా యావన్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా, సదరు పైన తెలిపిన కోర్టులో రెస్పాండెంట్ (1వ)కు శ్రీ కోర్టు వారు ఐ.పి 07/2023లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను బుద్ధి పూర్వకంగా తీసుకొనక AVOID చేయుచున్న మీదట, శ్రీ కోర్టు వారు SUBSTITUTE SERVICE క్రింద పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు ఆర్డర్ చేసినారు. కావున యిందులో 1వ రెస్పాండెంట్ కు తెలియజేయునది ఏమనగా, సదరు యీ యొక్క పేపరు ప్రకటనను నోటీసుగా భావించి ది. 26/03/2024 తేదీ ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా లేక వకీల్ ద్వారా హాజరయ్యి తమ అభ్యంతరములు తెలియపరుచుకోవచ్చును. లేనిచో ఏకపక్షంగా కోర్టు వారు ఆర్డర్ వేయుచున్నారని తెలియజేయడమైనది.
వాయిదా తేది. 26-03/2024.

కె.వి రంగారావు
పిటీషనర్ల తరపు న్యాయవాది
మాచర్ల - 522426
సెల్ : 9866872142